# మరో గీతాంజలి



## ముందు మాట

గీతాంజలి పుస్తకం గురించి చాలా మందికి ఒక గట్టి అభిప్రాయం ఉంది. అది ఒక గొప్ప ఆదర్శవాది రచన, మన స్థాయికి అర్థం కాదు అని. ఈ ఆలోచన సరి కాదు. నా e-book చదవండి, బాగా దృష్టి పెట్టి చదవండి. మీకు కావలసినంత సమయం తీసుకోండి కాని దీన్ని సూటిగా అర్థం చేసుకోటానికి అయితే  చదవ వద్దు. దీన్ని కేవలం ఆస్వాదించటానికి చదవండి. మీరూ ఒక పెద్ద జమిందారు కొడుకు/కూతురు అనుకొని చదవండి. చివరకు నా ఈ e-book మీ హృదయాన్ని కొద్దిగా కదిలిస్తే చాలు మీరు గీతాంజలి ని అర్థం చేసుకొన్నట్లు లెక్క. తెలుగులో అక్షరం ముక్క కూడా రాని నా భార్య అడిగింది, 'ఈ e-book ఎంత మంది చదువుతారు?' అని. ఈ e-book ధర 75/- రూ||మాత్రమే. నేడే కొనండి, చదవండి. నా ముందున్న ప్రశ్నకు మీరే జవాబు చెప్పండి.

ఇట్లు,

రచయిత.

నువ్వు నన్ను అంతం లేని వాడిని చేసావు. అలాంటిది నీ తృప్తి.  ఈ బలంలేని పాత్రని మళ్ళీ మళ్ళీ ఖాళీ చేస్తూ ఎప్పటికీ తాజా జీవితంతో నింపుతున్నావు.ఈ రెల్లు ముక్క నుంచి వచ్చిన చిన్న పిల్లన గ్రోవిని కొండలు,లోయలు మీద నుంచి తీసుకువెళ్తూ దాంట్లోంచి శాశ్వతంగా కొత్తపైన మధుర స్వరాలకు ఊపిరి పోస్తావు.నా చిన్న ఎద నీ చేతుల అమర స్పర్శతో పలుకలేని మధుర స్వరాలకు జన్మనిస్తూ ఆనందంతో దాని అవధులను పోగొట్టుకుంటుంది. నీ అపరిమిత బహుమతులు నా అతి చిన్న చేతుల మీదుగా వస్తున్నాయి.యుగాలు గడిచిపోయి నువ్వు నీ అపరిమిత బహుమతులను ఎడతెరపి లేకుండా ఇస్తున్నా ఇంకా నింపటానికి ఖాళీ మిగిలే ఉంది.

నువ్వు నన్ను పాడమని ఆజ్ఞాపించినపుడు నా హృదయం గర్వంతో పొంగిపోయినట్లయింది.నేను నీ మొహంకేసి చూస్తే నా కళ్ళ వెంట కన్నీరొస్తుంది.నా జీవితం మొత్తంలో కటువైన పొందిక లేనిదంతా ఒక తియ్యని సామరస్యంలో కరిగిపోయి నా ఆరాధన సముద్రం మీద సంతుష్టమయిన పక్షి ప్రయాణంలా రెక్కలు విచ్చుకొంటుంది. నేను పాడుతుంటె నువ్వు సంతోషిస్తావని తెలుసు. నేను నా పాట వల్లనే నీ ముందుకు వస్తానని తెలుసు.నేను నా పాట యొక్క దూరంగా పరుచుకున్న రెక్కల అంచులతో ఎప్పటికీ చేరుకోలేని నీ పాదాలను ముట్టుకొని పాడుతున్న ఆనందాన్ని తాగుతూ నన్ను నేను మర్చిపోయినా ప్రభువైన నిన్ను నేస్తంలా పిలుస్తున్నాను.

నాకు తెలియదు నువ్వు ఎలా పాడతావో,నా యజమాని! నేను ఎప్పుడు వింటాను నిశబ్ద ఆశ్చర్యంతో.నీ సంగీతం యొక్క కాంతి ప్రపంచాన్ని ప్రకాశింపజేస్తుంది. నీ సంగీతం యొక్క ఊపిరి ప్రపంచమంతట నడుస్తుంది.నీ సంగీతం యొక్క పవిత్రమయిన ప్రవాహం రాతి గోడలను పగులగోడుతూ ఉరకలు వేస్తుంది.నా హృదయం నీ పాటకు తోడవటానికి ఎదురుచూస్తుంది కాని వృధాగా తన గొంతుక కోసం పెనుగులాడుతుంది.నేను మాట్లాడతాను కాని నా మాటలు పాటలోనికి చొచ్చుకుపోక ఏడుస్తాను గందరగోళంలో. ఓహ్!నువ్వు నా హృదయాన్ని అంతం లేని నీ సంగీతపు వలలో బందీని చేసావు,నాయజమాని.

నా ప్రాణానికి ప్రాణమా,నీ జీవిస్తున్న స్పర్శ నా శరీరమంతా వ్యాపించి ఉందని తెలుసుకొని నేను నా శరీరాన్ని పవిత్రంగా ఉంచటానికి ప్రయత్నిస్తాను.నా మనసులో విచక్షనపు కాంతిని వెలిగించే నిజానివి నీవు అని తెలుసుకొని నా ఆలోచనల నుంచి అసత్యాలను ఎప్పుడూ బయటపెట్ట టానికి ప్రయత్నిస్తాను.

నా హృదయం నుంచి అన్ని పాపాలను దూరంగా తరమటానికి నేను ఎల్లప్పుడూ ప్రయత్నిస్తూ నీ స్థానం నా హృదయపు కోవెల అంతర్భాగంలో ఉందని తెలిసి నా ప్రేమను పువ్వులో పెడుతున్నాను.

నా చర్యలకు బలాన్ని ఇచ్చేది నీ శక్తి అని తెలిసి నా పనుల్లో నిన్ను బాహాటం చేయటానికి ప్రయత్నిస్తాను.

నేను నీ ప్రక్కన కూర్చోటానికి ఒక్క క్షణపు అనుభవాన్ని అడుగుతున్నాను.నా చేతిలో ఉన్న పనులను తరువాత పూర్తి చేస్తాను.నీ కనుచూపుకు దూరంగా నా హృదయానికి విశ్రాంతి కానీ తీరిక కాని తెలియదు.నా పని తీరంలేని సముద్రపు కష్టంలో ముగింపు లేని చాకిరి అవుతుంది.
ఈ రోజు గ్రీష్మం నిట్టూర్పులు,గుసగుసలతో నా కిటికీ దగ్గరకు వచ్చింది.తేనెటీగలు వాటి సమూహాన్ని పుష్పిస్తున్న చెట్ల ఆవరణలో నడిపిస్తున్నాయి. నేను ఇప్పుడు నీతో ముఖాముఖి కూర్చునే సమయం వచ్చింది ఈ నిశబ్దమయిన ఒలికి పోతున్న నిదానంలో నా జీవితాన్ని అర్పించటానికి పాడుతున్నాను.

ఈ చిన్నపుష్పాన్నిత్రుంచివేసి తీసుకుపో,ఆలస్యం చేయకు!అది వాడిపోయి మట్టిలో కలుస్తుందని నా భయం.నాకు నీమాలలో చోటు లేదేమో గాని బాధాకర నీ చేతి స్పర్శతో నన్నుగౌరవించి త్రుంచి వేయి.నాకు తెలియటానికి ముందుగానే రోజు ముగిసిపోయి పూజించే సమయం వెళ్లిపోతుందేమో.దీని రంగు చిక్కగా లేకపోయినా,వాసనలో పరిమళం లేకపోయినా నీ సేవలో వాడుకో.ఇంకా సమయం ఉండగానే దీన్ని త్రుంచివేయి!!

ఆమె అలంకారాలను నా పాట విడిచి పెట్టింది.ఆమెకు దుస్తుల మీద ఆశ కాని సరదా కాని లేదు.నగలు మా కలయికను చేడగోడతాయి.అవి మా ఇద్దరి మద్య వస్తాయి వాటి తళుకులు ఆమె గుసగుసలను బయట పెట్టవు నా కవి అనే అహంభావం ఆమె కళ్ళ ముందు సిగ్గుతో చచ్చిపోతుంది.ఓ మహా కవి!నేను నీ పాదాల దగ్గర కూర్చున్నాను.నువ్వు సంగీతాన్ని నింపటానికి వెదురుతో చేసిన వేణువులా నా జీవితాన్ని కేవలం సహజంగా సూటిగా చేయి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Maro+Gitanjali+Ronda+Madhu**

* * *